# బూటకపు వాగ్దానాలు నమ్మొద్దు

◆ తెలంగాణ ప్రజలను కర్ణాటక మాదిరిగా మోసం చేయడానికే ఆరు గ్యారెంటీలు ◆ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వనపర్తి, నవంబర్ 25: వనపర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ చేస్తున్న బూటకపు వాగ్దానాలను నమ్మొద్దని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ సూచించా రు. శనివారం జిల్లా కేంద్రంలోని పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రమేశ్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి నామినేషన్ రోజు వస్తే డబ్బులు ఇస్తామని చెప్పి తరలించి ప్రజలకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఇప్పటికే పలుచోట్ల బాధితులు రోడ్ల మీదికి, మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందర నిరసన వ్యక్తం చేసిన ఘటనలు మరవక ముందే, కాంగ్రెస్ అభ్యర్థి మరో నాటకానికి తేరతీసి కొత్తగా కర్ణాటక తరహాలో ప్రజలు, రైతుల దగ్గరకెళ్లి ఒక కూపన్ అందజేసి ఈ కూపన్ తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వచ్చేనెల నుంచి రూ.2500 లు మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు పడుతాయని మభ్య పెట్టుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రైతుల నుంచి పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతాల జిరాక్స్ కాపీలను సేకరిస్తున్నారని తెలిపారు. ఇటువంటి మోస పూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలు, రైతులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాటిని ఎన్నికల నియమావళి ఉల్లంఘన పరిగణనలోకి తీసుకొని ఈసీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, నాయకులు ఉంగ్లం తిరుమల్, ఎర్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.






పెబ్బేరులో మ్యానిఫెస్టో ప్రతులను అందజేస్తున్న నాయకులు

## పెబ్బేరులో ఇంటింటి ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 25: మండలంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసింది. మున్సిపాలిటీతో పాటు, గ్రామాల్లో కూడా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కష్టపడుతున్నారు. ప్రతిఒక్కరికీ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను పంపిణీ చేస్తున్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తెచ్చేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.



చౌడేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

## మంత్రి నిరంజన్‌రెడ్డి విజయం సాధించాలని అమ్మవారికి పూజలు

వనపర్తి, నవంబర్ 25: జిల్లా కేంద్రంలోని చౌడేశ్వరి ఆలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి విజయం సాధించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు నందిమళ్ల శారద తెలిపారు. ఈ ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డికి అమ్మవారి కృపాకటాక్షలు మెండుగా ఉండాలని, ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలని తోటి మహిళలతో కలిసి అభిషేకం, అర్చనలు చేయించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళలు బండారు భాగ్యమ్మ, ఇందిరమ్మ, లక్ష్మి, లలితమ్మ, తిరుపతమ్మ, ఆలివేలమ్మ, శివమ్మ పాల్గొన్నారు.

◆ నియోజకవర్గంలో ముమ్మరం చేసిన గులాబీ శ్రేణులు
◆ మంత్రి నిరంజన్‌రెడ్డిని మరో సారి గెలిపించాలని అభ్యర్థన
◆ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

# ఊపందుకున్న ప్రచారం

ఖిల్లాఘణపురం, నవంబర్ 25: మండల కేంద్రంతోపాటు సోలిపూర్, రుక్కన్నపల్లి, ఉప్పరిపల్లి, కోతులకుంట తండా, పర్వతాపూర్, మామిడిమాడ, మల్కిమియాన్‌పల్లి, తిర్మలాయపల్లి, కమాలోద్దీన్‌పూర్‌లో ఎన్నికల ప్రచారం జోరుందుకున్నది. శనివారం ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామాల్లోని ప్రజలకు బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాలీశ్వర్‌రెడ్డి, జాత్రునాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు అప్పులు, కన్నీళ్లు, ఆకలిచావులు మిగిల్చారు. కరువు ఒకవైపు నృత్యం చేస్తుండగా, మరోవైపు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా గత పాలకవర్గాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. పసిడి పంటలు పండే భూములు బీళ్లుగా మారాయని, బావుల్లో చెట్లు పెరిగి పూడుకుపోయినట్లు గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడంతో ప్రాజెక్టుల నిర్మాణం కోసం మంత్రి చొరవ తీసుకొని ఖిల్లాకు రూ.25వేల ఎకరాలకు సాగునీరందించారని. కొన్నేండ్లుగా కరవు, కాటకాలతో అల్లాడుతున్న రైతులకు సాగునీటి విడుదలతో వారి తలరాత మారిందన్నారు. ప్రస్తుతం మండలానికి కేఎల్ఐ నీరు చేరుకోవడంతో రైతుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. నీటితో చెరువులు నింపడంతో ఆయకట్టు భూములు సాగులోకి వచ్చాయని పేర్కొన్నారు. భూగర్భజలాలు పెరగడంతోపాటు, నీటివసతి అనుకులంగా ఉన్న భూముల్లో పంటలను సాగుచేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నారని పేర్కొన్నారని కార్యకర్తలు, ముఖ్యనాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మనకు అండగా ఉంటాయని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు విక్రం, నాయకులు, రవీందర్‌రెడ్డి, శేఖర్, నార్యనాయక్, పురంధర్‌రెడ్డి, మూర్తి, బాలరాజు, శ్రీనినాయక్, రాంరెడ్డి, కృష్ణానాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లాఘణపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రుక్కన్నపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఉప్పరిపల్లిలో..



శ్రీరంగాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

### బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

శ్రీరంగాపురం, నవంబర్ 25: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు పృథ్వీరాజ్ మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని ఓటర్లకు వివరిస్తూ నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు. ప్రతి కుటుంబానికి ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు అందించిన నిరంజన్‌రెడ్డికి మహిళలు, యువకులు, రైతులు తమ సహకారం అందించాలని కోరారు. పేదలకు తెలంగాణ ప్రభుత్వం, మంత్రి నిరంజన్‌రెడ్డి ఎల్లప్పుడు తోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.